## పోలింగ్ కేంద్రాల్లో మెరుగైన వసతులు

- అదనపు కలెక్టర్ యాదయ్య



పారుపల్లిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ యాదయ్య

కోయిలకొండ, అక్టోబర్ 19: అసెంబ్లీఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు మెరుగైన వసతులు కల్పించనునట్లు అదనపు కలెక్టర్ యాదయ్య తెలిపారు. గురువారం ఆయన మండలంలోని పారుపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ర్యాంపులు లేని చోట ఎన్నికల వరకు ర్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనంతరం పోలింగ్ కేంద్రాల్లో లైటింగ్, తాగునీరు ఇతర వసతుల కల్పనపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మండలంలో పోలింగ్ వివరాలు, ఉపాధి పనుల నిర్వహణ గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీపీవో వెంకటేశ్వర్లు, ఎంపీడీవో జయరాం, ఎంఎవో నసీర్అహ్మద్, కార్యదర్శి చంద్రశేఖర్, బీఎల్వోలు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తిచేయాలి

- జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని

మక్తల్‌టౌన్, అక్టోబర్19:ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల ఆన్‌లైన్ వివరాలను మండల వనరుల కేంద్రంలో వర్క్‌షాప్ ఏర్పాటు చేసి పూర్తి చేయాలని జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని అన్నారు. ఎస్‌డీఎంఎస్ యూడైస్ ప్లస్ పిల్లల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసే కార్యక్రమంలో భాగంగా గురువారం మండల వనరుల కేంద్రంలో సీఆర్‌పీలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల వివరాలు ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో, ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల వివరాలను రెండురోజుల్లో 100 శాతం ఆన్‌లైన్ పూర్తి చేయాలని ఆదేశించారు. మక్తల్ మండల వనరుల కేంద్రంలోనే వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేసుకొని, యుద్ధ ప్రాతిపదికన ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. లేకుంటే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటయ్య, జిల్లా సెక్టోరియల్ అధికారి నాగార్జున రెడ్డి, ఏపీవో సుధాకర్, సీఆర్పీలు సునీత, పరిమళ, సుగుణ, శ్రీనివాసులు, అల్తాఫ్, ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఎస్ఆర్.రెడ్డికి మద్దతుగా ప్రచారం



తండావాసులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

దామరగిద్ద, అక్టోబర్ 19: ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లనే తండాలు అభివృద్ధి చెందాయని రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ భీమయ్యగౌడ్ అన్నారు. గురువారం దామరగిద్ద తండాలో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పాలకులు తండాలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సీఎం కేసీఆర్ తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా చేసి అభివృద్ధి చేశారన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బక్క నర్సప్ప, పీఏసీసీఎస్ అధ్యక్షుడు పుట్టి ఈదప్ప, నాయకులు భీంరెడ్డి, కనికిరెడ్డి, తిప్పన్న, సోషల్ మీడియా నాయకులు అంజి పుట్టి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న చౌడేశ్వరీ మాత ఉత్సవాలు

ఊట్కూర్, అక్టోబర్ 19: మండలకేంద్రంలో చౌడేశ్వరీ మాత ఉత్సవాలు గురువారం రెండవ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా విగ్రహ మూర్తులకు జలాధివాసం, ధాన్యాధివాసం నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం విగ్రహ మూర్తుల పునః ప్రతిష్ఠాపన కార్యక్రమం, వాస్తు పూజ, హోమం ఉంటుందని దేవాంగ కుల సంఘం కమిటీ అధ్యక్ష, కార్య దదర్శులు కోస్మి హన్మంతు, తోటప్ప తెలిపారు.

# అభివృద్ధి పథంలో కొల్లంపల్లి

- సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం
- ఆహ్లాదాన్నిస్తున్న హరితహారం మొక్కలు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

నారాయణపేటరూరల్, అక్టోబర్ 19: తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్రంలోని పల్లెలు అభివృద్ధి పథంలో దూసుకొపోతున్నాయి. గత ప్రభుత్వాల పాలనలో పల్లెల అభివృద్ధి గురించి ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో పల్లెలన్నీ అభివృద్ధి బాట పట్టాయి. మండలంలోని కొల్లంపల్లి గ్రామంలో సుమారు 9,500 మంది జనాభా ఉంది. గత పాలకులు గ్రామాభివృద్ధి గురించి పట్టించుకోక పోవడంతో సరియైన రోడ్లు, డ్రైయినేజీలు లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లెప్రగతి కార్యక్రమంలో గ్రామంలోని సమస్యలను గుర్తించి అభివృద్ధి పనులు చేపట్టారు. గ్రామంలో చాల వార్డుల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ , సీసీ రోడ్ల నిర్మాణ చేపట్టారు. గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీలో వివిధ రకాలకు చెందిన 10వేల మొక్కలను పెంచి వాటిని గ్రామలోని వివిధ ప్రాంతాల్లో నాటారు. గ్రామా నికి వచ్చే రోడ్డుకు ఇరు వైపులా నాటిన మొక్కలు ఏపుగా పెరిగి మంచి నీడను ఇస్తున్నాయి. రైతులు సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు కొల్లంపల్లి క్లస్టరులో రైతు వేదికను నిర్మించారు. మనఊరు మనబడి ద్వారా ప్రాథమిక, ఉన్నత పాఠశాలకు రూ.15 లక్షల చొప్పున మంజూరు కాగా వాటి పనులు పూర్తయ్యాయి. బీసీ కమ్యూనిటీ భవనం మంజూరు కాగా పనులు ముగింపు దశలో ఉన్నాయి. ప్రభుత్వం అమలు చేస్తు న్న పథకాలన్నీ లబ్ధిదారులకు చేరేలా సర్పంచ్ సాయిరెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. గ్రామంలో 950 మంది లబ్ధిదారులు ఆసరా పింఛన్లు అందు కుంటున్నారు. మిషన్ కాకతీయ మొదటి దశలో గౌని చెరువు, ఊరచెరువులో పూడికతీత పనులు చేపటడం తో నీటి నిల్వ సామర్థ్యం, భూగర్భ జలాలు పెరిగాయి. దీంతో గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




రైతు వేదిక భవనం



గ్రామ శివారులో రోడ్డుకు ఇరువైపులా ఎపుగా పెరిగిన చెట్లు

### ఎమ్మెల్యే సహకారంతో



గ్రామంలో సమస్యలు తెలుసుకొని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి సహకారంతో వాటిని పరిష్కరిం చేందుకు కృషి చేస్తున్నాం. ఇటీవలే గ్రామ శివారులో 33/11కేవీ సబ్‌స్టేషన్ ప్రారంభించుకొన్నాం. పంచాయతీ పాలకవర్గం సహకారంతో ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేంకు కృషి చేస్తున్నాం. గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు.

– సాయిరెడ్డి, సర్పంచ్

## భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

### జెడ్పీటీసీ విజయభాస్కర్‌రెడ్డి



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోయిలకొండ, అక్టోబర్ 19: బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులతో వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని జెడ్పీటీసీ విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని దమయపల్లి, గార్లపాడ్ తదితర గ్రామాల్లో పర్యటించి బీఆర్ఎస్ నాయకులతో మాట్లాడారు. శుక్రవారం నుంచి పేట బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి దమయపల్లి నుంచి ఇంటింటి ప్రచారం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. కోయిలకొండ మండలంలో చేసిన అభివృద్ధి పనుల పూర్తి వివరాలు ప్రతి ఒక్కరికీ వివరిస్తామని తెలిపారు. కోయిలకొండ మండలంలో రాజేందర్‌రెడ్డి కృషితో పాలమూరు –కోయిలకొండ , వింజమూరు –నారాయణపేట డబుల్ రోడ్డు కల సహకారం అయిందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజనేయులు, సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతు బంధు కన్వీనర్ మల్లయ్యయాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీపాదరావు, ఉపసర్పంచ్ రామకృష్ణ రెడ్డి నాయకులు మోదీపూర్ రవి, శ్రీనివాస్‌రెడ్డి, రాజ వర్ధన్‌రెడ్డి, శ్రీహరిగౌడ్, శేఖర్‌చారి, సత్యయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## లలితాంబికాదేవీగా వాసవీ మాత

నారాయణపేట, అక్టోబర్ 19: పట్టణంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా 5వ రోజు గురువారం పట్టణంలోని శక్తిపీఠంలో మహాలక్ష్మీ అమ్మవారు లలిత త్రిపుర సుందరి అలంకరణలో, కన్యకాపరమేశ్వరీ ఆలయంలో వాసవీమాత లలితాదేవీ అలంకరణలో, మల్లాంబిక దేవీ ఆలయంలో అమ్మవారు కామాఖ్యాదేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

### పేట మండలంలో...

నారాయణపేటరూరల్,అక్టోబర్19: పేట మండలంలోని సింగారం గ్రామం శ్రీగిరి పీఠంపై కొలువైన భవానీ మాత ఆలయంలో దేవివరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. గురువారం అమ్మవారు మహాచండిదేవిగా దర్శనమిచ్చింది.కోటకొండలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు శాకంబరిదేవిగా దర్శనమిచ్చారు.

### మరికల్‌లో...

మరికల్ అక్టోబర్ 19 : మండలంలో దేవీశరన్న వరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం అమ్మవారు లలీతాత్రిపురసుందరీ దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు.

### ధన్వాడలో...

ధన్వాడ, అక్టోబర్ 19 : మండల కేంద్రంలో నెలకలొల్పిన దుర్గాదేవి గురువారం భక్తులకు లలితత్రిపురసుందరీదేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

## ముమ్మర తనిఖీలు

కృష్ణ, అక్టోబర్ 19 : మండలంలోని గుడెబల్లూర్‌లోని తెలంగాణ– కర్ణాటక సరిహద్దు బార్డర్ చెక్‌పోస్ట్ వద్ద పోలీస్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు చేపడ్తున్నారు. గురువారం ఎస్సై విజయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అదేవిధంగా కృష్ణపోలీస్ స్టేషన్ పరిధిలో స్టాస్టిక్స్ సర్వేలైన్స్ టీం(ఎస్ఎస్‌టీ) ఎకైజ్ అధికారులతో కలిసి ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.

### ఊట్కూర్‌లో...

ఊట్కూర్, అక్టోబర్ 19: మండల కేంద్రంలోని చెక్‌పోస్టు వద్ద ఎస్సై గోకారి ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా మండల కేంద్రం నుంచి మక్తల్, నారాయణపేట వైపు వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు వాహనాల్లో రూ. 50 వేలకు అదనంగా డబ్బును తరలిస్తే సీజ్ చేస్తామని తెలిపారు. అలాగే మద్యం తరలిస్తే స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### నర్వలో...

నర్వ, అక్టోబర్19: మండలంలో ఎస్సై సీహెచ్. కురుమయ్య ఆధ్వర్యంలో గురువారం ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా జక్లేర్–అమరచింత ప్రధాన రహదారిపై ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో నర్వ పోలీస్ సిబ్బందితో పాటు ప్రత్యేక పోలీసుల బృందం ఉన్నారు.

## నర్సరీల్లో మొక్కలను సంరక్షించాలి

కోయిలకొండ, అక్టోబర్ 19: మండలంలోని గ్రామాల్లో ఉన్న నర్సరీలోని మొక్కలను సంరక్షించాలని ఎంపీడీవో జయరాం సిబ్బందికి సూచించారు. గురువారం మండలంలోని మోదీపూర్, చిన్నలింగాల్ చేడ్ గ్రాలల్లోని నర్సరీలను పరిశీలించారు. హరితహారంలో నాటిన తరువాత మిగిలిన మొక్కలను నీరు పోసి జాగ్రత్తగా సంరక్షించాలని సూచించారు. మొక్కల వివరాలను అందించాలని కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో ఏపీవో నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.